కేవ్లానాయక్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు పితృవియోగం

పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



చిన్నగూడూరు: నివాళులర్పిస్తున్న రెడ్యానాయక్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 21: మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ తండ్రి కేవ్లా నాయక్ (103) శనివారం మధ్యాహ్నం పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని రాయపర్తి మండలం ఊకల్‌లో అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కేవ్లా నాయక్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మాజీ వైస్‌చైర్మన్ ఎండీ ఫరీద్, బీఆర్ఎస్ నాయకులు తేళ్ల శ్రీను, లునావత్ అశోక్‌నాయక్, రంజిత్, ఆవుల వెంకన్న, మల్సూర్, మత్యం వెంకన్న, మార్నేని రఘు, శంకర్, శివ మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌ను పరామర్శించారు.

కేసముద్రం నాయకుల పరామర్శ

కేసముద్రం: మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తండ్రి కేవ్లా నాయక్ మృతదేహంపై మండల బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శంకర్‌నాయక్‌ను పరామర్శించారు. వారిలో ఓలం చంద్రమోహన్, రావుల శ్రీనాథ్‌రెడ్డి, నీలం దుర్గేశ్, కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి, సజీర్ అహ్మద్, కముటం శ్రీనివాస్, లింగాల పిచ్చయ్య, కొమ్ము రాహుల్, ఎన్నమల ప్రభాకర్, నల్ల కిరణ్, బండారు గోపి, శతకోటి నరేశ్ ఉన్నారు.

రెడ్యానాయక్ పరామర్శ

చిన్నగూడూరు: మానుకోట మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ తండ్రి కేవ్లా నాయక్ మృతి చెందగా, పార్థివదేహంపై డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శంకర్‌నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

తెగిన రోడ్లు.. పట్టించుకోని అధికారులు

- ఇబ్బందులు పడుతున్న లక్ష్మీపురం గ్రామస్తులు
- అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని వేడుకోలు

కోతకు గురైన లక్ష్మీపురం -చిన్నముప్పారం వెళ్లే రహదారి

ఇనుగుర్తి, సెప్టెంబర్ 21: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి వెళ్లే రెండు వైపులా ప్రధాన రహదారులు పూర్తిగా తెగిపోయాయి. లక్ష్మీపురం నుంచి చిన్నముప్పారం వెళ్లే రోడ్డు వరదలకు పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ద్విచక్రవాహనం కూడా వెళ్లేందుకు వీలులేదని పేర్కొన్నారు. అదే గ్రామం నుంచి మహబూబాబాద్ ప్రధాన రహదారి వైపు వెళ్లే రోడ్డు సైతం తెగిపోయింది. అయినా కూడా అధికారులు అటువైపు కన్నెత్తి చూడడంలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రహదారులకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

లక్ష్మీపురం – మహబూబాబాద్ వెళ్లే ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంత

రోడ్లకు మరమ్మతులు చేయించాలి

మా గ్రామానికి రెండు వైపులా ఉన్న రోడ్లు ఇటీవల కురిసిన వర్షాల వల్ల వరదల ప్రభావంతో పూర్తిగా కొట్టుకుపోయాయి. రైతులు వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లడానికి చాలా ఇబ్బందిగా మారింది. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోవడం లేదు. రోడ్లు తెగిపోయి 15 రోజులు కావస్తున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయించాలి.

–ఎం యాకయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు, లక్ష్మీపురం

నిరుపేదల ఇండ్లను కూల్చొద్దు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 21: నిరుపేదల ఇండ్లను కూల్చొద్దని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రాజమౌళి అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక ఏండ్లుగా మానుకోట శివారు కాలనీలో ఉంటున్నారని ఆధార్, రేషన్‌కార్డు, ఇంటి నంబర్లు సైతం ఉన్నాయన్నారు. ఎకరాల కొద్దీ భూములు ఆక్రమించుకున్న వారిని వదిలిపెట్టి నిరుపేదల ఇండ్లను కూల్చివేస్తామని అనడం సరికాదన్నారు. సమావేశంలో భాగ్యమ్మ, సురేశ్, వెంకటాద్రి, రాజు, సుజాత పాల్గొన్నారు.

చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక బృందాలు

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 21: జిల్లాలోని ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో అక్రమ నిర్మాణాలను గుర్తించాలని, సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ పంచాయతీరాజ్, సర్వేయర్లను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఇందుకోసం మండల, డివిజన్ స్థాయిలో బృందాలుగా ఏర్పడి ప్రతి 15 రోజులకోసారి సమీక్ష చేయాలన్నారు. వైద్యాధికారులు హాస్టళ్లు, పాఠశాలలను సందర్శించి హెల్త్ క్యాంపులు నిర్వహించాలన్నారు. సమావేశంలో ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు డేవిడ్, లెనిన్ వత్సల్ టోప్పో, అధికారులు పాల్గొన్నారు.

ఇతరులకు భంగం కలుగకుండా చూడాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 21: ప్రతి ఒక్కరూ శాంతి, అహింసా మార్గంలో నడిచి ఇతరుల స్వేచ్ఛకు భంగం కలుగకుండా చూడాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. శనివారం కళాశాల ఆవరణలో ప్రపంచ శాంతి దినోత్సవం నిర్వహించి మాట్లాడారు. శ్రీనివాస్, వినోద్, వీరన్న, నాగరాజు పాల్గొన్నారు.

'రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్'కు మోడల్ విద్యార్థులు

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కురవి, సెప్టెంబర్ 21: సిరిసిల్లలో ఈ నెల 21, 22, 23 తేదీల్లో జరిగే జూనియర్ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు మండలంలోని నేరడ మోడల్ స్కూల్ విద్యార్థులు అంజిత, శ్రీజ, నందిని, హజీయా, అక్షిత, అశ్విత, వర్షిణి, సింధూ, విక్రమ్, వెంకటేశ్, జయరాజ్, బన్ని ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వై శ్రీకాంత్ తెలిపారు. శనివారం పాఠశాలలో విద్యార్థులు, పీడీ సురేశ్‌ను అభినందించారు.

ఉద్యమకారుల కుటుంబాలను ఆదుకోవాలి

కేసముద్రం, సెప్టెంబర్ 21: మృతి చెందిన తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు చాగంటి కిషన్ అన్నారు. శనివారం కేసముద్రంలోని హరిహర గార్డెన్‌లో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మాంకాల కట్టమల్లు, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఖాదర్, కోశాధికారిగా దామరకొండ ప్రవీణ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. రవీందర్‌గౌడ్, సోమన్న, యాకయ్య, కిరణ్, అశోక్, స్టాలిన్, కొమ్మన్న, శ్రీను, నర్సింహారెడ్డి, బాలుమోహన్, రామ్మూర్తి, గోపి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఎంఈవో పూల్‌చంద్‌పై చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 21: ఎంఈవో పూల్‌చంద్‌పై చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు నాయక్ అన్నారు. శనివారం సచివాలయంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి వెంకటేశంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు విధుల దుర్వినియోగంపై విచారణ అధికారిగా ఉన్న ఎంఈవో తప్పుడు రిపోర్ట్‌ను డీఈవోకు ఇచ్చారని, దీని వల్ల ఓ గిరిజన మహిళలకు అన్యాయం జరిగిందన్నారు. ఎంఈవోపై వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బోడ రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి, పాల్గొన్న నాయకులు

కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

గూడూరు, సెప్టెంబర్21: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదని బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, హామీల అమలు పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ పాలన, ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ఎన్నికల్లో సైనికుల్లా పనిచేసి పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, పట్టణ అధ్యక్షుడు చీదురు వెంకన్న, మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు రహీం, కరార్‌సింగ్, రాంచద్రు, రాములు, సురేశ్, రాములు, కుమార్, హైమద్, కొమురయ్య పాల్గొన్నారు.

సమాజహితం కోసం ఉపయోగపడాలి..

రఘును సన్మానిస్తున్న ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 21: సామాజిక మాధ్యమాలు సమాజహితం కోసం ఉపయోగపడేలా ఉండాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. శనివారం ఎస్పీ క్యాంపు ఆఫీస్‌లో ఇన్‌స్టాగ్రాం సహాయంతో రూ.21లక్షల సాయం అందించిన రఘును ఎస్పీ సన్మానించి మాట్లాడారు. జిల్లాలోని నర్సింహులపేట మండలం బొజ్జన్నపేటకు చెందిన ఓ మహిళ మరణించడంతో ఆమె ఇద్దరు పిల్లలు దిక్కులేని వారయ్యారు. ఈ అంశాన్ని జిల్లాలోని కురవికి చెందిన గంగరబోయిన రఘు తన ఇన్‌స్టాగ్రాం ఖాతాలో పోస్ట్ చేసి దాతలు ఆదుకోవాలని కోరాడు. దీంతో పెద్ద ఎత్తున దాతలు స్పందించి రూ.21లక్షల ఆర్థిక సాయం అందించారని పేర్కొన్నారు. రఘు భవిష్యత్‌లో ఇలాంటి మంచి పనులు మరెన్నో చేయాలని ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో రూరల్ సీఐ సరవయ్య, ఎస్సై సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

బాలవికాస ఆధ్వర్యంలో వార్షిక మహాసభ

తొర్రూరు, సెప్టెంబర్ 21: మండల కేంద్రంలోని లయన్స్ భవన్‌లో నిర్వహించిన బాలవికాస గ్రూప్ లీడర్ జనరల్ బాడీ సమావేశంలో బాలవికాస సంస్థ ప్రతినిధులు లతాప్రతాప్ మాట్లాడారు. లీడర్లకు ఉండాల్సిన నాయకత్వ లక్షణాలు, పొదుపు, ఆరోగ్య విషయాల గురించి వివరించారు. సంస్థ ప్రతినిధులు సుజాత, సెంటర్ మేనేజర్ వై రమ, కోఆర్డినేటర్లు రమ, శైల, శోభారాణి, సరిత పాల్గొన్నారు.

28న జాతీయ లోక్‌అదాలత్

సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి సరిత

తొర్రూరు, సెప్టెంబర్ 21: మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో ఈ నెల 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, మండల న్యాయసేవా సంస్థ చైర్మన్ మట్ట సరిత తెలిపారు. రాజీకి అవకాశమున్న క్రిమినల్, సివిల్, పెట్టి, చెక్‌బౌన్స్, బ్యాంకు సంబంధిత కేసులు, కుటుంబ తగాదాలు పరిష్కరిస్తారన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శనివారం కోర్టులో ప్రీలోక్ అదాలత్, పోలీస్‌తో సన్నాహక సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రీ లోక్ అదాలత్‌లో మద్యం తాగి పట్టుబడిన (డ్రంక్‌అండ్‌డ్రైవ్) కేసుల్లో పలువురికి రూ.89వేల జరిమానా విధించారు.

పురుగుల మందు తాగి ఫీల్డ్ అసిస్టెంట్ ఆత్మహత్య

శ్రీనివాస్(ఫైల్)

పెద్దవంగర, సెప్టెంబర్ 21: అప్పుల బాధతో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని పోచంపల్లిలో శనివారం జరిగింది. ఎస్సై క్రాంతి కిరణ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కోటగిరి శ్రీనివాస్ (42) ఉపాధి పథకంలో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఇటీవల వ్యవసాయంలో సరైన దిగుబడి రాక అప్పులపాలు అవడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

25న ఎస్‌జీఎఫ్ క్రీడలు

నెల్లికుదురు, సెప్టెంబర్ 21: మండల కేంద్రంలో ఈ నెల 25న 68వ మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడలు నిర్వహించనున్నట్లు మండల ఫిజికల్ డైరెక్టర్ ఐలయ్య తెలిపారు. శనివారం నెల్లికుదురులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఫిజికల్ డైరెక్టర్లు, వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 14, 17 ఏండ్లలోపు బాల, బాలికలకు వేర్వేరుగా కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో ఫిజికల్ డైరెక్టర్లు శ్రీనివాస్, ఇమామ్, కొమురయ్య పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

వంటశాలను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో మురళీధర్

మరిపెడ, సెప్టెంబర్ 21: హాస్టల్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గుండాల మురళీధర్ అన్నారు. శనివారం మున్సిపల్ కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ పరిసరాలు, వంటగది, స్టోర్‌రూం, డైనింగ్‌హాల్‌ను పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులు అనారోగ్యానికి గురైతే వెంటనే స్థానిక పీహెచ్‌సీలో వైద్యపరీక్షలు చేయించాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్, సిబ్బంది కృష్ణ, సిరి, జాన్సీ, జ్యోతి, అధ్యాపకులు ఉన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్టీయూ ధ్యేయం

నర్సింహారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి



మహబూబాబాద్ రూరల్: పీఆర్టీయూ నూతన కమిటీ సభ్యులు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 21: ఉపాధ్యాయుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పీఆర్టీయూ పని చేస్తున్నదని జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ అన్నారు. శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల అనేక సమస్యలపై పీఆర్టీయూ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా భూక్యా రామోజీ నాయక్, ప్రధాన కార్యదర్శిగా కాపరబోయిన సుజాత, అసోసియేషన్ అధ్యక్షుడిగా నాగరాజు, ఉపాధ్యక్షుడిగా విజయ్, కార్యదర్శులుగా మధు, సుశీలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మిర్యాల సతీశ్, వెంకటరెడ్డి, మురళి, గీత, ఉమాదేవి, కనకయ్య పాల్గొన్నారు.

పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా నర్సింహారెడ్డి

నెల్లికుదురు: పీఆర్టీయూ నెల్లికుదురు మండల అధ్యక్షుడిగా కొత్త నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంక బద్రినారాయణ, ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీశ్‌రెడ్డి తెలిపారు. నెల్లికుదురులోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో శనివారం సాయంత్రం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. అసోసియేట్ అధ్యక్షుడిగా చారగుండ్ల శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలిగా గుగులోత్ సరోజ, కార్యదర్శిగా ఎండీ అజీముున్నీసా, కార్యదర్శిగా తుమ్మల ఫణీంద్ర ఎన్నికైనట్లు తెలిపారు. మండల మాజీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యుగేంధర్‌రెడ్డి, రాకేశ్, అసోసియేట్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, శేషుకుమార్, రామ్మోహన్‌రెడ్డి, సాయిలు, శ్రీనివాస్, బిక్కు, చంద్రశేఖర్, అశోక్, పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ We are Hiring **PHARMACIST** (B.Pharmacy/M.Pharmacy). Fresher/ Experienced, PCI Certificate Must.Receptionist with 1Year experience(Min)Anaesthesia Technician with 2 Year experience(Min) Send your Resume to koorapatiads@gmail.com for more information Cont: **7337222096**.
NTW-000

★Doctor/Gynaecologist (DGO/MS), X-Ray Technician, Lab Technicians, PRO's, Staff Nurses, Receptionist to work in Multispeciality Hospital in Madikonda, Hanamkonda. Cell: 9951020366
NTW-314815

★**త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

BUSINESS OFFER

★**మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా** ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



కొత్తగూడ: బాపూజీ చిత్రపటం వద్ద నివాళులర్పించిన సంఘం నాయకులు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 21: సమాజంలో గొప్ప మానవతావాది కొండా లక్ష్మణ్ బాపూజీ అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. శనివారం బాపూజీ 12వ వర్ధంతి సందర్భంగా పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లక్ష్మణ్ బాపూజీ జీవితమంతా సమాజానికే అంకితం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో నారాయణసింగ్, సాయికిరణ్, నరేశ్, ఉమ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రంలో.

కేసముద్రం: మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకోవాలని మండల అధ్యక్షుడు సామల నర్సయ్య సూచించారు. మామిడాల శ్రీనివాస్, సామల ఉపేందర్, సమ్మయ్య, సాలమ లక్ష్మీనారాయణ, మాదకుమార్, కృష్ణ,శ్రీనివాస్, సాంబమూర్తి, వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు ఉన్నారు.

కొత్తగూడలో..

కొత్తగూడ: మండల కేంద్రంలోని పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు కుసుమ రాజన్‌బాబు, ప్రధాన కార్యదర్శి గుళ్లపెల్లి శ్రీను, కోశాధికారి దేవులపల్లి రాజు, కార్యవర్గ సభ్యులు శ్రీను, నాగరాజు, చందు, నరేందర్, రాజేశ్, మహిళా సంఘం నాయకులు రాజేశ్వరి, స్రవంతి పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

తొర్రూరు/ఇనుగుర్తి, సెప్టెంబర్ 21: మండలంలోని మడిపల్లి శివారులో అక్రమంగా తరలిస్తున్న మామిడి కలపను ఎఫ్ఆర్‌వో రేణుక ఆధ్వర్యంలో శనివారం పట్టుకున్నారు. తమకు అందిన సమాచారం మేరకు అటవీశాఖ సిబ్బంది బృందాలుగా తనిఖీలు చేశారని, శుక్రవారం అర్ధరాత్రి కేసముద్రం నుంచి వరంగల్‌కు మామిడి కలపతో వెళ్తున్న డీసీఎం వాహనాన్ని తనిఖీ చేసి రూ.60వేల విలువైన 12 టన్నుల మామిడి దుంగలను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాహనాన్ని సీజ్ చేసి డ్రైవర్ సుభాన్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో డీఆర్‌వో సక్రాం, ఇనుగుర్తి నార్త్‌జోన్ బీట్ ఆఫీసర్ కొట్టం జనార్దన్, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు పంటల్లో యాజమాన్య పద్ధతులు పాటించాలి

రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త రాంబాబు

డోర్నకల్, సెప్టెంబర్ 21: మిర్చి, వరి, పత్తి పంటల్లో చీడపీడల నివారణకు రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని కేవీకే మల్యాల శాస్త్రవేత్త రాంబాబు అన్నారు. శనివారం చిల్కోడు రైతు వేదికలో పంటల్లో చీడపీడల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. మిర్చిలో కలుపు తీయాలని, జీవన ఎరువులైన ట్రైకోడెర్మావిరిడి సూడోమోనాస్, పీఎస్‌బీ తప్పనిసరిగా వాడాలన్నారు. యురియా, క్లాంపెక్స్ ఎరువులు తక్కువ మోతాదులో ఎక్కువసార్లు వేయాలని, సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. కేవీకే మల్యాల శాస్త్రవేత్త క్రాంతి కుమార్, ఎంఏవో ఛాయరాజ్, ఏఈవోలు అవినాశ్, చరణ్, అనూష, రైతులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకాలు చేపట్టాలి

కురవి(సీరోలు), సెప్టెంబర్ 21: తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సీరోల్ మండలశాఖ ఆధ్వర్యంలో మండలంలోని పాఠశాలల్లో సమస్యల సేకరణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పాఠశాలలను శనివారం సందర్శించారు. కాంపల్లి పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి సజ్జనం విద్యాసాగర్ మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలను పెండింగ్ డీఏలు, బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు బలాష్టి రమేశ్ మాట్లాడుతూ సర్వీస్‌లో ఉంటూ మృతిచెందిన ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. మండల అధ్యక్షుడు బాబురావు, కమిటీ మెంబర్ రమేశ్, డోర్నకల్ బాధితులు సాయిబాబా, కార్తీక్ పాలొన్నారు.

రేపు అవగాహన సదస్సు

నెల్లికుదురు, సెప్టెంబర్ 21: మండల మయూరి సమాఖ్య కార్యాలయంలో పెరటి కోళ్ల పెంపకం, మధర్ యూనిట్‌ల లబ్ధిదారులకు ఈ నెల 23న అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏపీఎం వరదయ్య తెలిపారు. శనివారం నెల్లికుదురులో ఆయన మాట్లాడుతూ.. సీసీలు తమ క్లస్టర్ పరిధిలోని లబ్ధిదారులు తప్పకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో శ్రీనిధి రీజినల్ మేనేజర్ హాజరై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.